: భగవద్గీత పఠనం కార్యక్రమంలో.... : (15.10.2020)

పల్లవి : పరమపురుషు( డీ బాలు( డట
హరవిరుంచులు మొక్కే రదివో వాకిటను

చరణం : దేవు( డీత( డు సర్వదేవతల కొడయ( డు
వేవేలువేదములచే వేద్యు( డీతడు
దేవకీదేవికి వసుదేవునికి( గొడుకాయ
యీవిధము నో( చిరి వీరెంత భాగ్యవంతులో ॥పరమ॥

చరణం : అంతటా( దా నున్నవా( డు అరయ స్వతంత్రుడు
అంతము ఆదియులేని ఆదిమూరితి
వంతుకు యశోదకు నవ్వల నందగోపునికి
దొంతరకొడుకైనా( డు తొల్లి వీ రేపుణ్యులో ॥పరమ॥

చరణం : ఇందిరావల్లభు( డు ఇహపరనాయకు( డు
కందువ శ్రీవేంకటాద్రి( గాపున్నవా( డు
మందగొల్లెతలకెల్ల మర( ది దానైనా( డు
ఇందరు నిందరే వీరి కెన్నటి సంబంధమో ॥పరమ॥

– – –